మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 06 ఆదివారం 01 - 06 - 2025 పేజీలు: 8 వెల: 4

## రైతులకునేలఆరోగ్య సంరక్షణ, సుస్థిర పంట ఉత్పత్తి పద్ధతులపై అవగాహన కల్పించాలి



3లో..

### ఏపీ మెగా డీఎస్సీ హాల్ టికెట్లు

## రిలీజ్ చేసిన మంత్రి లోకేష్




మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ ఏపీ మెగా డీఎస్సీ 2025 హాల్ టిక్కెట్లను నేడు మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. అభ్యర్థులుకు అధికారిక పోర్టల్ లేదా వాట్సాప్ ద్వారా కూడా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీతో లాగిన్ అయి వారి హాల్ టిక్కెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఏపీ డీఎస్సీ హాల్ టికెట్ విడుదల

2లో..

### జూన్ 1 నుంచి రేషన్

## దుకాణాల్లోనే సరుకులు



మన గళం, అమరావతి : రాష్ట్రంలోని పేద కుటుంబాలకు జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారానే నిత్యావసర సరుకులను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇకపై ప్రతినెలా ఒకటో తేదీ నుంచి పదిహేనో తేదీ వరకు చౌక ధరల దుకాణాలు ప్రజలకు అందుబా టులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ దుకాణాలు ఉదయం 8 గంటల నుంచి

2లో..



### జాతీయ వీరత్వానికి

## చిహ్నంగా సింధూరం

మన గళం డెస్క్ : భోపాల్: సింధూరం సంప్రదాయకంగా వివాహ బంధానికి చిహ్నమైనప్పటికీ, ఇప్పుడు అది నారీ శక్తి జాతీయ వీరత్వానికి చిహ్న ంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ఉదహరిస్తూ ఇది భారతీయ మహిళల ధైర్యం, శక్తి, సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన చెప్పారు. మధ్యప్రదేశ్ భోపాల్‌లో

2లో..

### అంతరాష్ట్ర క్రికెట్ బెట్టింగ్

# ముఠా అరెస్ట్

**ఈ ముఠా సభ్యుల నుంచి రూ.91 లక్షల నగదు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం**




మన గళం, కర్నూలు: జిల్లాలోని ఆదోనీలో క్రికెట్ బెట్టింగ్ ముఠా యథేచ్ఛగా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. ఇంటర్నెట్, మొబైల్ యాప్‌లు అందుబాటులోకి రావడంతో క్రికెట్ బెట్టింగ్ ముఠాలు తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ప్రధానంగా యువతకు క్రికెట్‌పై ఉన్న ఇష్టాన్ని ఆసరాగా చేసుకుని కేటుగాళ్లు ముగ్గులోకి దింపుతున్నారు. పలు బెట్టింగ్ యాప్‌ల ద్వారా యువతను ఇందులోకి లాగుతున్నారు. అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించి యువతను బెట్టింగ్ పెట్టేలా చేస్తున్నారు. డబ్బులు వస్తాయనే ఆశతో వందలు, లక్షల్లో యువత అప్పుచేసి మరీ బెట్టింగ్ పెడుతున్నారు. బెట్టింగ్‌లో యువత ఆర్థికంగా నష్టపోయేలా చేస్తున్నారు. బెట్టింగ్‌లో డబ్బులు కోల్పోవడంతో యువత ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. బెట్టింగ్ ముఠాపై పోలీసులకు ఫిర్యాదులు అందండతో దీనిపై దృష్టి సారించారు. ఇవాళ(శనివారం) పలువురిని ఆదోనీ పోలీసులు అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదోనీలో బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు సమాచారం అందడంతో తనిఖీలు చేశారు. ఈ సోదాల్లో బెట్టింగ్‌కు పాల్పడుతున్న అంతరాష్ట్ర క్రికెట్ బెట్టింగ్ ముఠాను అరెస్ట్ చేశారు. ఏడుగురు నిందితులను అరెస్టు చేసి కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సమక్షంలో మీడియా ముందు పోలీసులు ప్రవేశపెట్టారు. వీరిని అదుపులోకి

2లో..

## గోశాలల అభివృద్ధికి ప్రత్యేక కమిటీ



- అత్యాధునిక గోశాలల ఏర్పాటుకు సీఎం రేవంత్ ఆదేశం
- నిర్వహణలో ధార్మిక సంస్థల భాగస్వామ్యంపై పరిశీలన

మన గళం, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునిక సదుపాయాలతో కూడిన గోశాలలను ఏర్పాటు చేసేందుకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోవుల సంరక్షణ, నిర్వహణ మెరుగుపరిచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ ప్రభుత్వ శాఖల

2లో..

### విద్యార్థుల వీసాలపై

## డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్య




**విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అధ్యక్షుడు ట్రంప్ హామీ**

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: చైనా విద్యార్థుల వీసాల విషయంలో అమెరికా నుంచి భిన్నమైన సంకేతాలు వెలువడుతున్నాయి. చైనా విద్యార్థుల వీసాలపై దృష్టి సారిస్తామని అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఈ అంశంపై అమెరికా

2లో..

### ద్వేషపూరిత ప్రసంగం.. ఎమ్మెల్యేకు

## రెండేళ్ల జైలు శిక్ష




మన గళం డెస్క్ : ద్వేషపూరిత ప్రసంగం కేసులో ఎమ్మెల్యే అబ్బాస్ అన్సారీ దోషిగా తేల్చింది మౌ జిల్లా సెషన్స్ కోర్టు. అతనికి 2 సంవత్సరాల జైలు శిక్ష విధించింది కోర్టు. మాఫియా లీడర్

2లో..

# కలెక్టరేట్‌లో కరోనా కలకలం

- ఐసోలేషన్‌కు ఉద్యోగులు
- కలెక్టరేట్‌లో పనిచేస్తున్న ఐదుగురు ఉద్యోగులకు కోవిడ్ పాజిటివ్
- ప్రభుత్వ అధికారులు ఎక్కడికక్కడ కరోనా పరీక్షలు




మన గళం, ఏలూరు : ఏలూరు కలెక్టరేట్‌లో కరోనా కలకలం రేపింది. కలెక్టరేట్‌లో పనిచేస్తున్న ఐదుగురు ఉద్యోగులకు కోవిడ్ పాజిటివ్‌గా వైద్యులు నిర్ధారించారు. దీంతో వారిని హెూం ఐసోలేషన్‌కు తరలించారు. నిన్న కలెక్టరేట్ సిబ్బందికి కరోనా పరీక్షలు నిర్వహించగా.. ఐదుగురికి కోవిడ్ పాజిటివ్ అని తేలింది. మిగిలిన సిబ్బందికి నెగెటివ్‌గా వచ్చింది. కలెక్టరేట్‌లో ఉద్యోగులకు కరోనా పాజిటివ్ రావడంతో తోటి ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా.. ఇటీవల కాలంలో కరోనా తీవ్రంగా ప్రబలుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. ప్రభుత్వ అధికారులు ఎక్కడికక్కడ కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నిన్న ఏలూరు కలెక్టరేట్ సిబ్బందికి ఆర్టీపీసీఆర్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో మొత్తం ఐదుగురు సిబ్బందికి కరోనా పాజిటివ్ అని తేలింది. ఈరోజు ఉదయం రిజల్ట్ రాగా... కరోనా పాజిటివ్ అని వచ్చిన ఐదుగురు ఉద్యోగులను హెూం ఐసోలేషన్‌కు తరలించారు. మొత్తం కలెక్టరేట్‌లోని రెండు సెక్షన్ల సిబ్బందికి కరోనా పరీక్షలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. అయితే పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు జిల్లాలో కరోనా చాప కింద నీరులా పారుతోంది. గత కొన్ని రోజులుగా పదికి పైగానే కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. ముఖ్యంగా ఏలూరులోనే దాదాపు ఐదు కేసులు నమోదు అయ్యాయి.

2లో..

### ఆపరేషన్ సిందూర్‌పై కామెంట్లు

## లా స్టూడెంట్ అరెస్ట్



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: పహల్గామ్ ఉగ్రదాడిలో పసుపు, కుంకుమలు కోల్పోయిన వారికి న్యాయం చేయటం కోసం భారత ఆర్మీ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద

2లో..

# జాతీయ వీరత్వానికి చిహ్నంగా సింధూరం

శనివారం నిర్వహించిన మహిళా శక్తీకరణ మహా సమ్మేళనంలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. దేవి అహల్యాబాయి హెూల్కర్ 300వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

– పేదలకు సాయం..

దేవుని ఆరాధన, ప్రజల సేవకు దేవి అహల్యాబాయి ఎలాంటి భేదం చూపలేదని ప్రధాని మోదీ అన్నారు. ఆమె పేదల జీవితాల్లో పురోగతి కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని చెప్పారు. కాశీలో సేవ చేసే అవకాశం నాకు లభించడం సంతోషకరమన్నారు. అక్కడే అహల్యాబాయి అభివృద్ధి పనులకు మొదట పునాది వేశారని మోదీ గుర్తు చేసుకున్నారు. ఆమె మహిళలను చేనేత రంగంలో శక్తివంతం చేశారని, నీటి సంరక్షణతో రైతులు ఎక్కువ ఆదాయం పొందేలా సహాయపడ్డారని వెల్లడించారు. స్త్రీలకు కూడా ఆస్తి హక్కులు ఉండాలని, భర్తలు అకాల మరణం చెందినా తిరిగి వివాహం చేసుకోవచ్చని అహల్యా ఆ కాలంలో చెప్పారని మోదీ అన్నారు.

– అనేక కుటుంబాలకు

అహల్యాబాయి గిరిజన సమూహాల కోసం కూడా కృషి చేశారని, వారికి వ్యవసాయ భూములు కేటాయించి అభివృద్ధికి తోడ్పడ్డారని ప్రధాని అన్నారు. జూనాగఢ్ నుంచి కుటుంబాలను మహేశ్వర్‌కు తీసుకొచ్చి, మహేశ్వరీ చీరల తయారీలో నైపుణ్యం నేర్పించారన్నారు. ఇది ఇప్పటికీ అనేక కుటుంబాలకు ఆదాయ వనరుగా ఉందని మోదీ తెలిపారు. అహల్యాబాయి అభివృద్ధి, పురోగతికి చిహ్నమని.. ప్రజలు ఇచ్చిందే మనకు సొంతమని ఆమె చెప్పారని మోదీ ప్రస్తావించారు.

# విద్యార్థుల వీసాలపై డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్య


**మొదటిపేజీ తరువాయి** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందన భిన్నంగా ఉంది. చైనా నుంచి వచ్చిన విద్యార్థులకు భరోసా కల్పిస్తూ ఆయన మీడియాతో మాట్లాడారు. అంతా బాగానే ఉంటారు. అంతా బాగానే జరుగుతుంది. వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికాలో విదేశీ విద్యార్థుల విషయంలో ప్రభుత్వం కఠినమైన విధానాలను అమలు చేస్తున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కొంతకాలం క్రితం, అమెరికాలో చదువుతున్న చైనా విద్యార్థుల్లో కొందరి వీసాలను రద్దు చేయనున్నట్లు విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో ప్రకటించారు. వారిలో చైనా కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలున్నవారు కూడా ఉన్నారని ఆయన సామాజిక మాధ్యమం వేదికగా పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వ నిర్ణయంతో చైనా విద్యార్థుల్లో ఆందోళనలు వ్యక్తమయ్యాయి. మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వాలా వద్దా అనేది అంచనా వేయడానికి, వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను అధికారులు అన్ని మార్గాలను ఉపయోగించి నిశితంగా తనిఖీ చేయనున్నారు. ఈ పరిణామాలపై చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావోనింగ్ స్పందించారు. అంతర్జాతీయ విద్యార్థులతో పాటు చైనా విద్యార్థుల చట్టబద్ధమైన హక్కులు, వారి ప్రయోజనాలను కాపాడాలని అమెరికాను కోరుతున్నట్లు తెలిపారు. ఇరు దేశాల మధ్య విద్యా సంబంధిత విషయాల్లో ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని సూచించారు.

# ద్వేషపూరిత ప్రసంగం.. ఎమ్మెల్యేకు రెండేళ్ల జైలు శిక్ష

ముఖ్తార్ అన్సారీ కుమారుడు, మౌ సదర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అబ్బాస్ అన్సారీ రెచ్చిగొట్టే వ్యాఖ్యలతో ద్వేషపూరిత ప్రసంగం కేసులో మౌ జిల్లా సెషన్స్ కోర్టులో తీర్పు వెలువడనుంది. కోర్టు తీర్పుతో అబ్బాస్ అన్సారీ ఇప్పుడు శాసనసభ సభ్యత్వాన్ని కూడా కోల్పోతారని స్పష్టమవుతోంది. న్యాయమూర్తి డాక్టర్ కె.పి. సింగ్, చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్, ఎంపీ ఎమ్మెల్యే కోర్ట్ శిక్షను ప్రకటించారు. 2022 సంవత్సరంలో, ఎన్నికల సమయంలో ద్వేషపూరిత ప్రసంగం చేసిన కేసులో అబ్బాస్ అన్సారీ, ఉమర్ అన్సారీలపై కొత్వాలిలో కేసు నమోదైంది. అబ్బాస్, ఉమర్ గట్టి భద్రత మధ్య కోర్టులో హాజరయ్యారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, కోర్టు ప్రాంగణం చుట్టూ భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. ఈ కేసులో ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత,డాక్టర్ కె.పి. సింగ్ తీర్పు వెలువరించారు.

ఎమ్మెల్యే అబ్బాస్ అన్సారీపై 2022 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేసు నమోదైంది. ఎన్నికల సమయంలో, మౌలోని పహద్‌పురా ప్రాంతంలో ఒక బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సమయంలో అబ్బాస్ అన్సారీ వివాదాస్పద ప్రకటన చేశాడని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాతాలు పరిష్కరించాలని అధికారులను బెదిరించాడని, దీనిని ద్వేషపూరిత ప్రసంగంగా పరిగణించారని ఆరోపించారు. ఈ ప్రసంగానికి సంబంధించి సబ్-ఇన్‌స్పెక్టర్ గంగారామ్ బింద్ మౌ కొత్వాలిలో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దాదాపు 3 సంవత్సరాలు కొనసాగిన విచారణ తర్వాత ఈ కేసులో తీర్పు ఇవాల వచ్చింది. మాఫియా డాన్ ముఖ్తార్ అన్సారీ కుమారుడు అబ్బాస్ అన్సారీ 2 నెలల క్రితమే జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యాడు. సుప్రీంకోర్టు నుండి గ్యాంగ్‌స్టర్ చట్టం కింద మధ్యంతర బెయిల్ పొందిన తర్వాత అతను బయటకు వచ్చాడు. అబ్బాస్ అన్సారీపై నేర కార్యకలాపాలు, అక్రమ ఆర్థిక లావాదేవీలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈడీ అతనిపై దర్యాప్తు చేసి మనీలాండరింగ్, గ్యాంగ్‌స్టర్ చట్టం కింద కేసు నమోదు చేసింది.

# ఆపరేషన్ సిందూర్‌పై కామెంట్లు.. లా స్టూడెంట్ అరెస్ట్



**మొదటిపేజీ తరువాయి** స్థావరాలను భారత ఆర్మీ ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు. భారత ఆర్మీ చేపట్టిన ' ఆపరేషన్ సిందూర్'పై దేశ ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు. అయితే, కొంతమంది మాత్రం అనవసరంగా నోరు పారేసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ గురించి తప్పుగా మాట్లాడారు.

పుణెకు చెందిన శర్మిష్ట పనోలి అనే లా స్టూడెంట్ కూడా ఆపరేషన్ సిందూర్ గురించి తప్పుగా మాట్లాడింది. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో కొన్ని రోజుల క్రితం ఓ పోస్టు పెట్టింది. ఓ మతాన్ని టార్గెట్ చేస్తూ కామెంట్లు చేసింది. ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. దీంతో తీవ్ర దుమారం చెలరేగింది. నెటిజన్లు ఆమెపై ఫైర్ అయ్యారు. తాను తప్పు చేశానని గుర్తించిన శర్మిష్ట వీడియోను వెంటనే డిలీట్ చేసింది. తన ఎక్స్ ఖాతాలో ఓ క్షమాపణ పోస్టు పెట్టింది. ' నాకు ఎవర్నీ బాధ పెట్టాలన్న ఉద్దేశ్యం లేదు. ఆ వ్యాఖ్యలు కేవలం నా వ్యక్తిగతం మాత్రమే. నా వ్యాఖ్యలు ఇబ్బంది పెట్టి ఉంటే క్షమించండి' అని పేర్కొంది. అయితే, అప్పటికే పరిస్థితి చెయ్యిదాటి పోయింది. ఆపరేషన్ సిందూర్‌పై ఆమె చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలపై కోల్‌కతాలోని ఓ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. శుక్రవారం కోల్‌కతా పోలీసులు షర్మిష్టను గురుగ్రాములో అరెస్ట్ చేశారు. ఈ రోజు(శనివారం) ఆమెను అలీపోర్ కోర్టులో హాజరుపరిచారు. శర్మిష్ట అరెస్ట్‌పై పోలీసులు మాట్లాడుతూ.. ' శర్మిష్టకు, ఆమె కుటుంబానికి చాలా సార్లు నోటీసులు పంపాము. ఎవరూ పట్టించుకోలేదు. తప్పించుకుని తిరుగుతూ ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కోర్టు అరెస్ట్ వారెంట్ ఇచ్చింది. శుక్రవారం గురుగ్రాములో ఆమెను అరెస్ట్ చేశాము' అని తెలిపారు.

# ఏపీ మెగా డీఎస్సీ హాల్ టికెట్లు రిలీజ్ చేసిన మంత్రి లోకేష్

**మొదటిపేజీ తరువాయి** సందర్భంగా మంత్రి లోకేష్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. 'మెగా డీఎస్సీ నిర్వహణ పట్ల మా నిబద్ధత నెరవేరింది. డీఎస్సీలో అభ్యర్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి' అని ఆకాంక్షించారు. ఏపీ మెగా డీఎస్సీ హాల్ టికెట్లు రిలీజ్ అయ్యాయి. అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులోకి వచ్చాయి. అయితే, ఈసారి అధికారులు వాట్సప్ ద్వారా కూడా అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. 95523 00009కు మెసేజ్ చేస్తే చాలు. హాల్ టికెట్లు పొందవచ్చని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లోని 16,347 టీచర్ పోస్టుల ప్రభుత్వం ఈ నియామకం ద్వారా భర్తీ చేయనుంది. స్కూల్ అసిస్టెంట్ , సెకండరీ గ్రేడ్ టీచర్, శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్ టీచర్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ ,ప్రిన్సిపాల్స్ పోస్టులు భర్తీ చేసేందుకు జూన్ 6 నుంచి 30 వరకు సీబీటీ విధానంలో పరీక్ష నిర్వహించనున్నారు. . మొత్తం 3,35,401 మంది ఈ పరీక్షకు దరఖాస్తు చేశారు.




# జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల్లోనే సరుకులు

**మొదటిపేజీ తరువాయి** మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటాయని పవన్ వివరించారు. గత ప్రభుత్వం పేదలకు రేషన్ సరుకులు అందించే చౌకధరల దుకాణాలను మూసివేసిందని పవన్ విమర్శించారు. "ఇంటింటికీ సరుకులు అందిస్తామని చెప్పి, రూ.1,600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేశారు. అయితే, ఇంటింటికీ ఇవ్వడం మానేసి, నెలలో ఒకటి రెండు రోజులు మాత్రమే ప్రధాన కూడళ్లలో వాహనాలు నిలిపి సరుకులు పంపిణీ చేయడంతో ఎంతో మంది పేదలు ఇబ్బందులు పడ్డారు" అని ఆయన అన్నారు. రేషన్ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకోవాల్సి వచ్చిందని, చిరుద్యోగాలు చేసుకునేవారు సెలవులు పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన రేషన్ బియ్యం, ఇతర సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపిందని పవన్ తెలిపారు. ఈ విచారణలో భాగంగా వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖపట్నం ఓడరేవుల్లో పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఇటువంటి అక్రమాలను అరికట్టేందుకే, తిరిగి చౌకధరల దుకాణాల ద్వారానే పేదలకు నిత్యావసరాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన స్పష్టం చేశారు. ఈ కొత్త విధానంలో భాగంగా, దివ్యాంగులు మరియు 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పేద ప్రజలకు సక్రమంగా, సకాలంలో నిత్యావసరాలు అందేలా చూడటమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన పునరుద్ఘాటించారు.

# గోశాలల అభివృద్ధికి ప్రత్యేక కమిటీ

**మొదటిపేజీ తరువాయి** ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, గోశాలల ఏర్పాటుకు సంబంధించి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలని ఆయన సూచించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన గోశాలకు సంబంధించిన డిజైన్లను రాబోయే నాలుగైదు రోజుల్లోగా ఖరారు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ప్రతిపాదిత కమిటీ, గోశాలల ఏర్పాటుకు సంబంధించిన అన్ని అంశాలపై లోతైన అధ్యయనం చేసి, నిర్దేశిత గడువులోగా సమగ్రమైన, పూర్తిస్థాయి ప్రణాళికను ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తొలి విడతలో భాగంగా, పశుసంవర్ధక, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలలు, అలాగే దేవాలయాలకు చెందిన అందుబాటులో ఉన్న భూముల్లో ఈ ఆధునిక గోశాలలను ఏర్పాటు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. నిర్మించబోయే గోశాలలు కేవలం గోవులను ఇరుకు ప్రదేశాల్లో బంధించినట్లుగా ఉండరాదని, అవి స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా, అన్ని రకాల అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందుకోసం, ప్రతి గోశాలను కనీసం 50 ఎకరాల విశాలమైన స్థలంలో ఏర్పాటు చేసేలా అనువైన భూములను గుర్తించాలని ఆయన ఆదేశించారు. అంతేకాకుండా, ఈ గోశాలల సమర్థవంతమైన నిర్వహణ కోసం ధార్మిక సంస్థలు, సేవా సంఘాలను భాగస్వాములను చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

# అంతరాష్ట్ర క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

తీసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ముఠా సభ్యుల నుంచి రూ.91 లక్షల నగదు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడారు. బెట్టింగ్ వల్ల నిర్వాహకులకు మాత్రమే లాభం ఉంటుందని సామాన్యులు మోసపోతున్నారని చెప్పారు. క్రికెట్ బెట్టింగ్ యాప్‌లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్రికెట్ బుకీలు డబ్బు ఆశ చూపి యువతను క్రికెట్ బెట్టింగ్‌కు ప్రోత్సహించినా..బెట్టింగ్‌కి పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు.



# కలెక్టరేట్‌లో కరోనా కలకలం



**మొదటిపేజీ తరువాయి** ఇప్పుడు తాజాగా ఏలూరు కలెక్టరేట్‌లో మరో ఐదు కేసులు బయటపడటంతో జిల్లాలో కరోనా తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో తణుకుకు సంబంధించి ఓ ఉద్యోగికి కరోనా సోకింది. చికిత్స అనంతరం తిరిగి కరోనా పరీక్షలు నిర్వహించగా నెగిటివ్ అని తేలింది. ఏలూరు కలెక్టరేట్‌లో కరోనా నిర్ధారణ అవడంతో అప్రత్తమైన అధికారులు ఎక్కడికక్కడ శానిటైజేషన్ చర్యలు చేపట్టారు. ఇక ఏపీలో తొలి కరోనా కేసు విశాఖపట్నంలో నమోదు అయ్యింది. విశాఖకు చెందిన ఓ మహిళకు కరోనా పాజిటివ్ అని నిర్ధారణ అవడంతో వెంటనే చికిత్స అందేశారు. ఆమె కుటుంబం ఉంటోన్న పరిసరాల్లో శానిటైజేషన్ చేశారు. అలాగే కడప రిమ్స్‌లో 70 ఏళ్ల మహిళకు కరోనా పాజిటివ్ అని తేల్చారు వైద్యులు. జలుబు, జ్వరంతో బాధపడుతున్న మహిళకు కరోనా పరీక్షలు నిర్వహించగా కరోనాగా నిర్ధారణ అయ్యింది.

## షర్మిలమ్మ కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

**– సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష**



మన గళం,కర్నూలు పాతబస్తీ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష కోరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో జిలాని భాష మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల పర్యటనలో భాగంగా కర్నూలు జిల్లాలో జూన్ 11వ తేదీన సాయంత్రం మూడు గంటలకు షర్మిలమ్మ గారు కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కార్యకర్తల సమావేశమునకు విచ్చేయుచున్నారని కనుక ఈ సమావేశమునకు కాంగ్రెస్ నాయకులు, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంస్థల నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలెనని జిలాని భాష తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు గారు, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, కాంగ్రెస్ నాయకులు ఎండ్లూరి లాజరస్, షేక్ రియాజుద్దీన్, సయ్యద్ ఖాద్రీ పాష, అబ్దుల్ హై, ఐఎన్టియుసి ఆర్ ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకునేలఆరోగ్య సంరక్షణ, సుస్థిర పత్తి ఉత్పత్తి పద్ధతులపై అవగాహన కల్పించాలి



– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : రైతులకు నేల ఆరోగ్య సంరక్షణ, సుస్థిర పత్తి ఉత్పత్తి పద్ధతులపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నేల ఆరోగ్య సంరక్షణ, పత్తిలో పంట రక్షణ యాజమాన్యం బుక్ లెట్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో అత్యధికంగా సాగు చేపడుతున్న పత్తి పంట సాగు లో సుస్థిరమైన పద్ధతులు ప్రవేశపెట్టడానికి మారి స్వచ్ఛంద సేవా సంస్థ, జిల్లా వ్యవసాయ శాఖ తో కలిసి ఒక వినూత్నమైన బెటర్ కాటన్ ప్రాజెక్ట్ కార్యక్రమం కోడుమూరు, దేవనకొండ మండలాల్లో అమలు చేస్తున్నారన్నారు.. దాదాపుగా 8 వేల 75 మంది రైతులతో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా రైతులకు సుస్థిర పత్తి ఉత్పత్తి పద్ధతులపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నేల ఆరోగ్య సంరక్షణ, పత్తి సాగులో నేల ఆరోగ్య నిర్వహణ వాతావరణ మార్పులను తట్టుకునే ప్రకృతి అనుకూల వ్యవసాయ పద్ధతులు, పత్తి సాగులో ఉత్తమ సస్యరక్షణ పద్ధతులు, బెటర్ కాటన్ సూత్రాలు, ప్రమాణాలు, సూచికలు, పత్తి పింజ నాణ్యత కాపాడుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై బుక్ లెట్స్ ప్రచురించి అవగాహన కల్పించడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు..కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి పి.యల్.వరలక్ష్మి, మారి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.మురళి తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల కింద 50 మందికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు

**– నియామక ఉత్తర్వులు అందజేసిన జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

**– అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన కలెక్టర్**



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : కారుణ్య నియామకాల కింద 50 మందికి జూనియర్ అసిస్టెంట్ లుగా ఉద్యోగాలు ఇస్తూ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందచేశారు.శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు కలెక్టర్ నియామక ఉత్తర్వులను అందచేశారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో వెల్ఫేర్%డ% ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లుగా 05 మందికి, పంచాయతీ సెక్రెటరీ జీఆర్ విఐ లుగా 04 (నలుగురికి), వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ లు గా 09 మందికి, మహిళా పోలీస్ గా 01(ఒక్కరికి), రెవెన్యూ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ లుగా 05 మందికి, వివిధ డిపార్ట్మెంట్లలో జూనియర్ అసిస్టెంట్లు గా 26 మందికి మొత్తం 50 మందికి జిల్లా కలెక్టర్ ఉద్యోగ నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు..ఇది మంచి అవకాశం అని, ఉద్యోగాలు పొందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగాలు పొందిన వారంతా మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులుగా ఎదిగే అవకాశం ఉందని, ఇప్పటినుంచే అన్ని అంశాలను నేర్చుకుని, కెరీర్ ను డెవలప్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిఆర్ఓ, ఏఓలను అభినందించిన కలెక్టర్ : 50 మందికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగ నియామక పత్రాలు అందచేసినందుకు కలెక్టర్ డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, ఏఓ విజయశ్రీ లను అభినందించారు.. ఇంతమందికి ఉద్యోగాలు ఇవ్వడం చిన్న విషయం కాదని, ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించినందుకు కలెక్టర్ వారికి అభినందనలు తెలియచేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ, చొరవ చూపడం వల్ల తమకు ఉద్యోగ నియామకం జరిగిందని అభ్యర్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. సమావేశం లో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ, కలెక్టరేట్ ఏవో విజయశ్రీ, సంబంధిత సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు..

## 2 న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**– అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు**

**– జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా.**

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : జూన్ 02 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## కౌలు రైతులకు సులభంగా రుణాలు మంజూరు చేయాలి

**– స్వయం సహాయక సంఘాలు బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి – జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య**

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : కౌలు రైతులకు సులభంగా రుణాలు మంజూరు చేయాలని , స్వయం సహాయక సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో 6వ జిల్లా కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని 43 ప్రాథమిక సహకార సంఘాలు (ప్రాథమిక అగ్రికల్చర్ క్రెడిట్ కమిటీలు) కంప్యూటర్జేషన్ చేయడం జరిగిందని , డిస్టిక్ కోపరేటివ్ బ్యాంక్ లు కూడా ఇతర జాతీయ కమర్షియల్ బ్యాంకుల లాగా లావాదేవీలు , నియమాలు పాటిస్తూ ఆన్ లైన్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నందువలన కొన్ని సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల ను డిస్ట్రిక్ట్ కోపరేటివ్ బ్యాంకుల కు ట్రాన్స్ఫర్ చేసే చర్యలు మరియు క్రొత్తగా ఖాతాలు తెరిచే చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు.జిల్లాలోని సిసిఆర్ కార్డ్స్ కలిగిన కౌలు రైతులకు సహకార బ్యాంకులు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. పొలం యజమాని పంట రుణాలు తీసుకుని ఉన్నట్లయితే అతని అకౌంట్ ను హెూల్డ్ లో పెట్టి అతనికి మళ్లీ పంట రుణం ఇవ్వకుండా చూడాలని, సీసీఆర్ కార్డు కలిగిన కౌలు రైతుకు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు.నిర్ణీత సమయం తర్వాత కౌలు రైతు సిసిఆర్ కార్డు ను రెన్యువల్ కూడా చేయవలసిందిగా ఆదేశించారు. ప్రపంచంలో అత్యధిక ధాన్యపు నిలువలు చేయ తలపెట్టిన ప్రణాళికలో భాగంగా జిల్లా లో 10 మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ (ఎం పీ ఎఫ్ సి) గోడౌన్ ల నిర్మాణాల నిమిత్తం ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ గొడౌన్ ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం అగ్రి ఇన్ఫ్రా ఫండ్ ద్వారా రుణాలు (4 శాతం వడ్డీ తో) మంజూరు చేస్తుందని ఆ రుణాల కు 33 శాతం సబ్సిడీ కూడా ఉంటుందని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలోని స్వయం సహాయక బృందాలకు సహకార సంఘ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మూడు లక్షల రూపాయలు రుణానికి 7 శాతం వడ్డీ 5 లక్షలకు 8 శాతం వడ్డీ అంతకంటే ఎక్కువ మొత్తానికి 9 శాతం వడ్డీ ఉంటుందని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు.ఈ కమిటీలోకి పిడి డ్వామా మరియు పిడి మెప్మా లను డిసి డిసి లోకి సభ్యులుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. వీరి సభ్యులకు కోపరేటివ్ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. కోఆపరేటివ్ సొసైటీ ల నిర్మాణానికి రెవెన్యూ శాఖ స్థలం కేటాయించినప్పుడు జిల్లా పరిషత్ సీఈవో మరియు పిడి డ్వామా ల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించే చర్యలు తీసుకోవాల్సిందిగా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ల కు అప్రోచ్ రోడ్లను ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ ద్వారా డ్వామా విభాగం ఏర్పాటు చేసే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కర్నూలు జిల్లా మిల్క్ ఫెడరేషన్ సంఘాన్ని 15 రోజుల లోగా స్థాపించవలసినది గా ఇంచార్జీ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశానికి డి సి ఓ రామాంజనేయులు , డ్వామా పిడి వెంకటరమణయ్య , జిల్లా కోపరేటివ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ మరియు సీఈవో రామాంజనేయులు, అగ్రికల్చర్ జెడి వరలక్ష్మి , పిడి మెప్మా నాగ శివలీల, డిఎం సివిల్ సప్లై నాగ సుధా , మత్స్యశాఖ , మార్కెటింగ్, ఉద్యాన శాఖ , జిల్లా పరిషత్ ఏవో అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ హాల్ టికెట్ల డౌన్లోడ్‌సమస్యను పరిష్కరించాలి




– డివైఎఫ్ఐ నేతల డిమాండ్

మన గళం,కర్నూలు సిటి : రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ హాల్ టికెట్లను మే 30వ తేదీ నుండి డౌన్లోడ్ చేసుకోమని తెలియజేసింది. కానీ రకరకాల సమస్యల వల్ల 31వ తేదీ ఉదయం నుండి డౌన్లోడ్ అవుతున్నాయి. అయితే యు హేవ్ మే నాట్ సెలెక్ట్ ఎనీ పోస్ట్ అని చాలామందికి చూయించడంతో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లా నిరుద్యోగులతో కలిసి సెయింట్ క్లారెట్ స్కూల్లో నంద్యాల కర్నూల్ డిఈఓ లను కలిసి సమస్యను వివరించారు. వారు ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకంత సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. అయితే డీఎస్సీ అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు అప్లై చేసుకున్న వారికి ఒక పోస్టుకు మాత్రమే తేదీ సమయం చూపిస్తుంది. మిగిలిన పోస్టులకు హాల్ టికెట్లో ఎప్పుడు పరీక్ష ఉంటుంది చెంటరు సమయం వివరాలు తెలియట్లేదు. కావున వెంటనే అప్లై చేసుకున్న అభ్యర్థులందరికీ అన్నీ పరీక్షలకు హాల్ టికెట్లు ప్రభుత్వము అందుబాటులో పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కూడా తప్పులు దొర్లినట్టు రీవాల్యుయేషన్ తర్వాత తెలిసింది. అలాగే 45 రోజుల్లో పరీక్ష పెట్టడానికి సిద్ధపడిన ప్రభుత్వానికి కనీసం హాల్ టికెట్లను సిద్ధం చేసి వెబ్సైట్లో ఉంచడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. విద్యాశాఖ తప్పులు తడకల వల్ల ఇప్పటికే పర్సంటేజ్ సమస్యతో, వయస్సు సమస్యతో రాష్ట్రంలో లక్షలాదిమంది డీఎస్సీ పరీక్ష రాసుకునే అవకాశాన్ని కోల్పోయారని ఆరోపించారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

# వర్షాకాలం మొదలైనందున ఆయా శాఖల అధికారులు అప్రమత్తం కావాలి

- జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- పిజిఆర్ఎస్ సమస్యలను మండల స్థాయిలో పరిష్కరించాలి
- ఇళ్ల స్థలాలు లేని పేదల నుండి దరఖాస్తులు తీసుకోవాలి
- ఇళ్ళ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : వర్షాకాలం మొదలైనందున ఇరిగేషన్, పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా,వైద్య ఆరోగ్య శాఖల అధికారులు అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ నుండి స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, జిల్లా అధికారులతో కలెక్టర్ యోగాంధ్ర, హౌసింగ్, రెవిన్యూ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరద వచ్చే ఇబ్బంది ఉన్న ప్రాంతాలను పరిశీలించాలని, కెనాల్స్, చెరువు కట్టల వద్ద మరమ్మత్తులు ఏమైనా చేయాల్సి ఉంటే వాటిని చేపట్టాలని కలెక్టర్ జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీల్లో, గ్రామపంచాయతీల్లో డ్రైనేజ్ బ్లాక్ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఈవో పీఆర్డీ లను ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులు వాటర్ పైప్ లైన్ లను చెక్ చేయాలని, ఓహెచ్ఎస్ఆర్ లను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు యాంటీ లార్వా, ఫాగింగ్ తదితర కార్యక్రమాలను చేపట్టి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వారం లోపు ఈ శాఖల అధికారులు ఇందుకు సంబంధించి న నివేదికను తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే వారిని రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. పెద్దకడబూరు మండలం రిజిస్ట్రేషన్ లో చాలా వెనుకబడి ఉందని, అలాగే దేవనకొండ, ఎమ్మిగనూరు, కోసిగి, బెళగల్ , మంత్రాలయం , కర్నూల్ రూరల్ మండలాలు కూడా రిజిస్ట్రేషన్ చేయడంలో పురోగతి తీసుకుని రావాలన్నారు.. కర్నూలు అర్బన్, గోనెగండ్ల మండలాలు రిజిస్ట్రేషన్ చేయడంలో ముందున్నాయన్నారు..అలాగే జూన్ 21 వ తేదీన యోగా దినోత్సవం నిర్వహించేందుకు అన్ని గ్రామాల్లో, మున్సిపాలిటీ లలో వేదికలు గుర్తించాలని, యోగా చేసేందుకు వీలుగా వసతుల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. వెన్యూ రిజిస్ట్రేషన్ లు కర్నూలు అర్బన్, ఆదోని అర్బన్ లో పెండింగ్ లో ఉన్నాయని, త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. ప్రతి వారం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ లో 90 శాతం అర్జీలు రెవెన్యూ శాఖవే ఉంటున్నాయని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ ల దగ్గరకు సమస్యలు రావడం లేదని, అన్నీ కలెక్టరేట్ కే వస్తున్నాయని, మండల స్థాయిలో సమస్యలు పరిష్కరిస్తే కలెక్టరేట్ కు ఎందుకు వస్తారని కలెక్టర్ తహసీల్దార్లను ప్రశ్నించారు.. రెవెన్యూ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను 5 రకాలుగా విభజించుకోవాలని గతంలో కూడా చెప్పడం జరిగిందన్నారు.. సర్వే, అప్పీల్ పిటిషన్లు, కరెక్షన్, సివిల్ డిస్ప్యూట్, కోర్టు ఆర్డర్ ల వారీగా పిటిషన్లను విభజించుకుని ఒక స్పష్టతతో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ డి ఓ లు, తహసీల్దార్లు సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పది రోజుల తర్వాత ఈ అంశం పైన డీటెయిల్ రివ్యూ చేస్తామని, అర్జీల పరిష్కారం ఏ విధంగా జరుగుతోంది అని పరిశీలించేందుకు ఆర్డీవోలతో పాటు డిప్యూటీ కలెక్టర్లను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లను కూడా నియమించడం జరిగిందన్నారు.హౌసింగ్ ఫర్ ఆల్ కి కార్యక్రమంలో భాగంగా ఇళ్ల స్థలాలు లేని పేదల నుండి దరఖాస్తులు తీసుకోవాలని , చెప్పినప్పటికీ ఈ అంశంలో పురోగతి లేదన్నారు.. జిల్లా అంతటా ఇంటి పట్టాల కొరకు కేవలం 4 వేల మంది మాత్రమే దరఖాస్తు చేసుకోవడం ఏంటని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. హాలహర్వి లో 2, కృష్ణగిరి లో 3, తుగ్గలి 6, గూడూరు అర్బన్ 0 దరఖాస్తులు రావడం ఏంటి అని కలెక్టర్ సంబంధిత తహసీల్దార్, గూడూరు మున్సిపల్ కమిషనర్లను ప్రశ్నించారు. పత్తికొండ డివిజన్ లో 457 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని, విఆర్ఓ లు ఇంటి ఇంటికి వెళ్ళి వెరిఫై చేసి, ఇళ్ళ స్థలాలు లేని పేదలచే దరఖాస్తు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రెగ్యులరైజేషన్ కింద వచ్చిన 330 దరఖాస్తులను వెరిఫై చేసి త్వరితగతిన డిస్పోస్ చేయాలని ఆర్డీవో లను ఆదేశించారు. ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జూన్ 10వ తేదీ లోపు రోజుకు 250 ఇళ్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ సి, ఆర్ ఎల్ స్థాయిలో ఉన్న ఇళ్లను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. గత వారం రోజులుగా పురోగతి చూపని మండలాల అధికారులను ఇక్కడికి పిలిపించాలని కలెక్టర్ హౌసింగ్ పీడీని ఆదేశించారు.. అలాగే జూన్ 5 వ తేదీ లోపు పెండింగ్ లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను కూడా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.పీఎం కిసాన్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ లను ఆదేశించారు..... సీసీఆర్సీ కార్డులకు 25 వేల లక్ష్యాల్ని కేటాయిస్తే 1125 మాత్రమే చేశారని, త్వరితగతిన కేటాయించిన లక్ష్యాల్ని సాధించాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు. పాజిటివ్ పర్సెప్షన్ కి సంబంధించి పెన్షన్, ఫర్టిలైజర్, జిఎస్డబ్ల్యూఎస్ సర్వీసులు, హౌసింగ్, ఉపాధి హామీ పనులు, విద్యుత్, రేషన్, తదితర 16 అంశాల మీద రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్, క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజల నుండి తీసుకుంటున్న ఫీడ్ బ్యాక్ కి సంబంధించిన నివేదికలను సచివాలయం వారీగా పంపించడం జరుగుతుందని సంబంధిత ఆర్డీఓ, తహసిల్దార్ , ఎంపిడిఓ లు తనిఖీ చేసి ప్రతి నెల నివేదికలు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. పిఎం సూర్యఘర్ కు సంబంధించి 80 వేల రిజిస్ట్రేషన్ లు చేయడం జరిగిందని, వారితో మాట్లాడి, రుణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ , హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హరితాంధ్ర లో భాగంగా జూన్ 5 వ తేదీన మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం చేయాలి

- జిల్లాలో లక్ష మొక్కలు నాటాలి
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : హరితాంధ్ర లో భాగంగా జూన్ 5 వ తేదీన మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.శనివారం తన క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హరితాంధ్ర కార్యక్రమంలో జిల్లా లో ఒక లక్ష మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు.. అటవీ శాఖ అధికారులు మొక్కలను అన్ని ప్రదేశాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాలనీలు , కొండ ప్రాంతాలు, నీటి సమూహాలు , పార్కులు , కార్యాలయాలు, ఫారం పాండ్స్ తదితర అన్ని ప్రదేశాలలో మొక్కలు నాటాలని ఆదేశించారు. భాగంగా గార్గేయపురం నగరవనం లో నిర్వహించాలని ఆదేశించారు. మామిడి , సపోటా , దానిమ్మ , జామ , నేరేడు తదితర పండ్ల మొక్కలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ శ్యామల, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డి ఆర్ డి ఏ పిడి రమణారెడ్డి, డ్వామా పిడి వెంకటరమణయ్య, మెప్మా పీడీ నాగ శివలీల, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లు తేజశ్రీ , విజయకుమార్ , సోషల్ ఫారెస్ట్ అధికారులు,ఆదోని ,ఎమ్మిగనూరు ,గూడూరు మున్సిపల్ కమిషనర్లు , హార్టికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం




మన గళం,కర్నూలు సిటి : సెయింట్ మేరీస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ 1986బి87 విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. గురువుల పట్ల గౌరవం తో స్నేహితులు అందరు కలసి వారికి బోధించిన గురువులకు సన్మానం చేశారు. ఈకార్యక్రమం డీవీఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చెయ్యడం జరిగింది. మేరీ టీచర్, అమల టీచర్, ప్రమీల టీచర్, సుధ టీచర్లను సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్. శ్రీనివాస్,పీ. కాళీ ప్రసాద్, పీ. శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల కు రెండో గేట్ ఓపెన్

- ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకే
- ఆస్పత్రిలో పార్కింగ్ స్థలాలు గుర్తింపు



మన గళం,కర్నూలు వైద్యం : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చే రోగులు.. ఎటువంటి ఇబ్బంది పడరాదన్న సదుద్దేశంతో ఆస్పత్రి రెండవ గేట్ ను ఓపెన్ చేస్తున్నామని, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,చెప్పారు. శనివారంర ఆయన మాట్లాడుతూ దీంతో కొంత ట్రాఫిక్ సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. రోగులకు వేగంగా,మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో సోమవారం నుంచి ఆస్పత్రి రెండవ గేట్ ( ఇన్) ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఆస్పత్రిలో పార్కింగ్ స్థలాలు లేక కొన్నేళ్లుగా రోగులు...వైద్య సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని, ఇక నుంచి పార్కింగ్ సమస్య తలెత్త కూడదని పార్కింగ్ స్థలాలను కూడా గుర్తించామని, వాటిని అభివృద్ధి చేసిన తరువాత అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. రోగికి ఐడీ కార్డు...వివిధ వ్యాధుల నిమిత్తం వచ్చే రోగులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఐ.డి. కార్డ్, మరియు ఆధార్ కార్డు లింక్ అయినా ఫోన్ వారి వెంట తీసుకురావాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చిన యుహెచ్ఐడి నెంబర్ ద్వారా వారి హెల్త్ రికార్డు పర్మినెంట్గా ఐడి ద్వారా వారికి ట్రీట్మెంట్ త్వరగా అందుతుందని అన్నారు. ప్రజలను మీడియా ద్వారా ప్రజలను కోరారు. రోగికి వచ్చిన వ్యాధి.. చికిత్స వివరాలు.. రక్త, యూరిన్ పరీక్షలు తదితర అంశాలను ఆన్లైన్లో నమోదయితాయని అన్నారు.దీంతో సదరు రోగి ఏ ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వెళ్లినా యుహెచ్ఐడి ఐడీ కార్డు నెంబరు ద్వారా కంప్యూటర్లో వివరాలు ఉంటాయన్నారు. ప్రతి పీహెచ్సీలో కూడా ఐడీ కార్డును రూపొందిస్తారని, అక్కడికి వెళ్లి కార్డు తయారు చేయించుకుంటే మేలని, ఇక్కడికి వచ్చి ఇబ్బంది పడరాదన్నారు.

## కానిస్టేబుల్ మెయిన్స్ రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్
- అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత.
- సి.సి.కెమరాలు , డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ.
- పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి.
- హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలి.
- కర్నూలు కేంద్రంలో మొత్తం 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- పరీక్షకు హాజరు కానున్న మొత్తం 7,588 మంది అభ్యర్థులు



మన గళం,కర్నూలు క్రైం : ఆంధ్రప్రదేశ్ పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 1 వ తేది ఆదివారం పోలీసు కానిస్టేబుల్ (సివిల్,ఎపిఎస్పీ) అభ్యర్థులకు మెయిన్స్ రాత పరీక్షలను కర్నూలు పట్టణం లోని 16 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ పరీక్ష ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఉంటుందన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులకు జిల్లా ఎస్పీ సూచనలు తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులను ఉదయం 9 గంటల నుండే పరీక్ష హాలులోకి అనుమతిస్తారన్నారు. ఉదయం 10 గంటల తర్వాత ఎట్టి పరిస్థితులలోనూ పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించరన్నారు. హాల్ టికెట్ తో పాటు బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్నులను తెచ్చుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల హాజరును బయోమెట్రిక్ ద్వారా నమోదు చేస్తారన్నారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, మరియు ఇతర వస్తువులు పరీక్ష హాల్లోకి అనుమతించబోమన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద సి.సి.కెమరాలు మరియు డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. అన్నిపరీక్ష కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధి లోని జిరాక్స్ మరియు కంప్యూటరు కేంద్రాలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. కర్నూలులో మొత్తం 16 పరీక్షా కేంద్రాలలో 7,588 మంది అభ్యర్థులు మెయిన్స్ రాత పరీక్ష వ్రాస్తున్నారని ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఏలాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా సంబంధిత పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

16 పరీక్ష కేంద్రాలు :

1)జి.పుల్లా రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్.ఏ సెంటర్-ఏ, నంద్యాల రోడ్, కర్నూలు,

2 )జి.పుల్లా రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ (ఎ), సెంటర్-బి, నంద్యాల రోడ్, కర్నూలు,

3)జి.పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ %డ%టెక్నాలజీ, నందికొట్కూర్ రోడ్, వెంకయ్యపల్లి ,కర్నూలు,

4రవీంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్, ఇఇ.వి., వెంకాయపల్లి దగ్గర,నందికొట్కూర్ రోడ్, కర్నూలు

5 )సెయింట్. జోసెఫ్స్ డిగ్రీ కాలేజ్, సెంటర్-ఏ, కర్నూలు

6)సెయింట్. జోసెఫ్స్ డిగ్రీ కాలేజ్, సెంటర్-బి. కర్నూలు

7) మాంటిస్సోరి సీనియర్ సెకండరీ స్కూల్, సెంటర్-ఏ.ఏ.క్యాంప్, కలెక్టరేట్ వెనుక, కర్నూలు,

8)మాంటిస్సోరి సీనియర్ సెకండరీ స్కూల్, సెంటర్బి.ఏ.-క్యాంప్, కలెక్టరేట్ వెనుక, కర్నూలు,

9 )డా. కె.వి. సుబ్బా రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, దూపాడు ఎన్హెచ్ 44 , కర్నూలు,

10)మాంటిస్సోరి ఇండస్ రెసిడెన్షియల్ స్కూల్, సెంటర్-ఏ.ఎన్.హెచ్.44, గుత్తి రోడ్,

11)మాంటిస్సోరి ఇండస్ రెసిడెన్షియల్ స్కూల్, సెంటర్-బి, కర్నూలు.

12)ఎథీనా స్కూల్, హెూటల్ కోనీ రెంట్ డైమ్ దేవరపాడు కర్నూలు

13)డా. కె.వి. సుబ్బా రెడ్డి స్కూల్ , దూపాడు కర్నూలు ,

14)డా. కె.వి. సుబ్బా రెడ్డి ఇన్నిట్యూట్ ఆఫ్ ఫార్మసీ, దూపాడు , కర్నూలు

15 )బృందావన్ ఇన్నిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %డ%సైన్స్, పెద్దటేకూర్,కర్నూల్,

16)శ్రీ శంకరాస్ డిగ్రీ కళాశాల, గాయత్రి ఎస్టేట్, కర్నూలు.

## డిప్యూటీ సూపరిండెంట్,యూరాలజీ విభాగధిపతి డా.సీతారామయ్య సేవలు..ఎనలేనివి




మన గళం,కర్నూలు వైద్యం : డాక్టర్ సీతారామయ్య సేవలు మరవలేనివి.... డాక్టర్ సీతారామయ్య ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో యూరాలజీ ప్రొఫెసర్ గా విభాగాధిపతిగా కొన్ని వేల మంది పేద రోగులకు నిరంతరం సేవలందించారని అదేవిధంగా ఆయన చేతులు మీదుగా ఎంతోమంది సూపర్ స్పెషాలిటీ వైద్యులు తయారయ్యారని ప్రభుత్వ వైద్యుడిగా వారి సేవలు వెలకట్టలేనివని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ అన్నారు. శనివారం మెడికల్ కాలేజీలోని న్యూ లెక్చరర్ గ్యాలరీలో యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ సీతారామయ్య పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని ఏపీజీడిఏ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యూరాలజీ విభాగానికి సీతారామయ్య లేని లోటు పూడ్చలేనిది అని అన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ యూరాలజీ విభాగాధిపతి సీతారామయ్య సున్నిత మనస్కులని ప్రతి పేదవాడిని ఆప్యాయంగా పలకరించి వైద్య సేవలు అందించారని కొనియాడారు. వారు మరింతకాలం వైద్యుడిగా సేవలందించి ఉంటే ఇంకా ఎంతో మేలు జరిగేదని తలచారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆసుపత్రిలో యూరాలజీ విభాగం తలమానికమని డాక్టర్ సీతారామయ్య ఆ విభాగాన్ని ఎటువంటి సమస్యలు లేకుండా రోగులకు పూర్తిస్థాయిలో సేవలు అందించుటకు శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. వీరు సేవల ద్వారా ఎంతోమంది వైద్య విద్యార్థులు ఆ విభాగంలో ఖ్యాతి గడించారన్నారు. ఏపీ జి డి ఏ అధ్యక్షులు బ్రహ్మాజీ మాస్టర్ మాట్లాడుతూ సీతారామయ్యగారి సేవలు పేద ప్రజలకు ఎంతో మేలు చేశాయని ఏపీ జి డి ఏ ప్రతి ప్రభుత్వ వైద్యుడికి గౌరవిస్తూ వారి అన్ని సమస్యల పరిష్కారంలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమానికి కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, రీజనల్ ఐ హాస్పిటల్ సూపరిండెంట్, డా.పృథ్వి వెంకటేష్, డిప్యూటీ సూపరిండెంట్, డాక్టర్ శ్రీరాములు, వైస్ ప్రిన్సిపల్, డాక్టర్ సాయి సుధీర్, డా.రేణుక దేవి, డా.హరి చరణ్, డాక్టర్ల వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్, డాక్టర్ జయరాం డాక్టర్ ధమామ్ శ్రీనివాసులు అనస్తీసియా ప్రొఫెసర్, డా.రామ్ శివ నాయక్, అసోసియేట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సు... సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం....మంత్రి బీసీ





మన గళం బనగానపల్లె : ప్రజల శ్రేయస్సు సంక్షేమమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రోడ్లు భవనాల మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శనివారం అన్నారు. నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం పలుకూరు గ్రామంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్వయాన పింఛన్ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి వారి యోగక్షేమాలను తెలుసుకొని పింఛన్లను పంపిణీ చేయడం జరిగింది. పింఛన్ల పంపిణీ అనంతరం మంత్రి మాట్లాడుతూ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో పింఛన్ లబ్ధిదారులు అసౌకేర్యానికి లోన్ అవకుండా మన ప్రియతమా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతినెలా క్రమం తప్పకుండా దాదాపుగా 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ అందిస్తున్నామని జూన్ నెల నుంచి కొత్తగా దాదాపుగా 71 వేల మంది లబ్ధిదారులకు స్పౌజ్ పింఛన్లు కూటమి ప్రభుత్వం అందిస్తుందని మంత్రి తెలిపారు. అలాగే ఒకేసారి మూడు నెలల పింఛన్ తీసుకునే వేసలబాటు కల్పించిన ఘనత కూడా మనకూటమి ప్రభుత్వం కె చెల్లుతుందని మంత్రి అన్నారు.

## మంత్రి ఫరూక్ ను మర్యాద పూర్వకంగా కలిసిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్

మనగళం, నంద్యాల :డాక్టర్ ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్ రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఫరూక్ ను నంద్యాల క్యాంపు కార్యాలయంలో, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏ.వి.ఆర్. ప్రసాద్ లతో కలసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంలో తాను కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ గా, కర్నూలు జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ గా పని చేసే సమయంలో వైద్య,ఆరోగ్యశాఖ మంత్రిగా ఫరూక్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి క్యాన్సర్ యూనిట్ కోసం, ఇతర అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించిన విషయం గుర్తు చేసి మంత్రి ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు చెందిన వ్యక్తి ప్రతిష్టాత్మక డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతిగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి వైస్ చాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్ ను కోరారు.



## బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆధ్వర్యంలో గ్రామ కమిటీల సమావేశం




మన గళం డోన్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు బిజెపి కిషన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హేమ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షుడు చిగురుపాటి కుమార్ స్వామి నియోజకవర్గ రైతులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ రైతుల పరిస్థితులు, స్థితిగతులు మారడం లేదని రైతుల సమస్యలను పట్టించుకునే అధికారులు కరువయ్యారని అలాగే ప్రతి గ్రామంలో కిసాన్ మోర్చ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనివలన రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనరల్ ఇన్చార్జి చంద్రశేఖర్, గ్రామ కమిటీ కన్వీనర్ శరత్ కుమార్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఈరన్న, కిసాన్ మోర్చా నాయకులు నాగమ్మోహన్ రెడ్డి, బాలరాజు, శివరాం రెడ్డి, ఆర్మీ రామయ్య, హరి నాయుడు, చలపతిరావు, నాగార్జున, పోల వెంకటేశ్వర్లు, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో యువ నాయకుడు..



మన గళం అవుకు : నంద్యాల జిల్లా అవుకు మండలం రామాపురం గ్రామంలో శనివారం అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి పింఛన్ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యువ నాయకుడు ఉగ్రసేనారెడ్డి మాట్లాడుతూ ఒకటవ తేదీ ఆదివారం కావటంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అభివృద్ధి అంటేనే టిడిపి ప్రభుత్వమని ఆయన అన్నారు.

## డ్రైనేజీ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే కోట్ల



మన గళం డోన్ పట్టణంలోని గుత్తి రోడ్ వద్ద మసీదు సమీప ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజ్ సమస్య పై డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి వ్యక్తిగతంగా పరిశీలన జరిపారు. మసీదు ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న అనంతరం, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమస్యను తక్షణమే పరిష్కరించాలంటూ సంబంధిత మున్సిపల్ మరియు నేషనల్ హైవే, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రజల ఆరోగ్య భద్రతకు భంగం కలిగించే ఇలాంటి సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల శ్రేయస్సే తనకు ప్రధానం అని, అవసరమైతే మళ్లీ అధికారులతో సమావేశమై సమస్య పరిష్కారాన్ని పర్యవేక్షిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## రిటైర్మెంట్ జీవితం ఆనందంగా గడపాలి

మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమ జీవితాన్ని ఆనందంగా గడపాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం నగరపాలక కార్యాలయంలో పదవి విరమణ పొందిన జూనియర్ అసిస్టెంట్ యస్.శేషాద్రిని సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, అకౌంట్స్ ఆఫీసర్ చండి ప్రసాద్, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేల్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, సుబ్బన్న, స్వర్ణలత, మంజూర్ బాష, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంప్యూటర్ శిక్షణ పొందిన 220 మంది విద్యార్థులకు నాగార్జున స్కూల్ డైరెక్టర్ ఎద్దుల మహేశ్వర్ రెడ్డి సర్టిఫికెట్లను అందించారు




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని స్థానిక నాగార్జున విద్యానిలయం లో వేసవి సెలవు లో కోడుమూరు మరియు ఇతర చుట్టుప్రక్కల గ్రామాల విద్యార్థులకు 40 కంప్యూటర్ల ద్వారా ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ వేసవిలో ఉచిత కంప్యూటర్ శిక్షణ పొందిన 220 మంది విద్యార్థులకు నాగార్జున స్కూల్ డైరెక్టర్ ఎద్దుల మహేశ్వర్ రెడ్డి నాగార్జున యాదవ్ మరియు ఎద్దుల సూర్య రెడ్డి సర్టిఫికెట్లను అందజేశారు , ఈ కార్యక్రమంలో ఎద్దుల సూర్య రెడ్డి గారు విద్యార్థుల ను ఉద్దేశించి ప్రస్తుత కంప్యూటర్ యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఒక్క విద్యార్థికి అవసరమని అందుకోసం మా వంతుగా విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరిగిందని దీనిని మీరందరూ సద్వినియోగం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు డైరెక్టర్ నాగార్జున యాదవ్ మాట్లాడుతూ ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణను ఒక సంవత్సరానికే పరిమితం చేయకుండా ప్రతి సంవత్సరం వందల మంది విద్యార్థులకు ఈ శిక్షణ ద్వారా ప్రయోజనం చేకూరుస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి , సునీల్, ఆదిలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఫరూక్



మనగళం, నంద్యాల : పట్టణంలోని10 వ వార్డు నశం వీధిలో బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవిందు నాయుడు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు. 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు. అదేవిధంగా వెయ్యి రూపాయలు ఉన్న పెన్షన్ రెండు వేలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడన్నారు. గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ప్రజలను నమ్మకద్రోహం చేశారన్నారు. టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం మూడు వేల పెన్షన్ ని నాలుగు వేలకు పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల రూ 1000 చొప్పున మొత్తం కలిపి రూ 7000 లను అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేపు జూన్ 1 వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందే అంటే ఈరోజు 31 మే 2025 వ తేదీన నంద్యాల నశం వీధిలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల ఇంచార్జి కమిషనర్ వెంకట దాస్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ , నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , 19 వ వార్డు టిడిపి ఇంచార్జి షేక్ మున్నా , 15 వార్డ్ టీడీపీ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు , మాజీ కౌన్సిలర్లు అజ్మీర్ , మిద్దె హుస్సేన్ , 10 వార్డ్ టీడీపీ నాయకులు ఫయాజ్ , ఆసిఫ్ , సమీయుల్లా , హుస్సేన్ వాలి , మాభాష , జాకీర్ మరియు మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమాలకు హాజరైన వైకాపా నేత కాటసాని



మన గళం,కల్లూరు రూరల్ : పాణ్యం నియోజకవర్గం పరిధిలో జరిగిన పలు కార్యక్రమాలకు వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం గడివేముల మండలం : కరిమద్దెల గ్రామంలో వైకాపా నాయకుల ఆహ్వానం మేరకు గ్రామంలో జరుగుతున్న శివాలయం ధ్వజస్తంభ ప్రతిష్ట,శ్రీకృష్ణ విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గని గ్రామంలో కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ భారతి హాస్పిటల్ లో మానసిక ఆరోగ్య విభాగం తనిఖీ



మన గళం,కర్నూలు లీగల్ : జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి శనివారం పెంచికలపాడు లోని విశ్వభారతి జనరల్ ఆసుపత్రిలోని మానసిక వికలాంగుల విభాగాన్ని తనిఖీ చేశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో మానసిక వికలాంగుల సంక్షేమం కోసం, వారికి న్యాయ సహాయం అందించడం కోసం ఎల్.ఎస్.యు.యం.కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం వార్డు లోని మానసిక వికలాంగులను కలిసి వారితో మాట్లాడారు న్యాయపరమైన హక్కుల గురించి వారికి తెలియజేశారు. వికలాంగుల ఆరోగ్య,సంరక్షణ , అలాగే వారికి అందుతున్న ఆహార, వైద్య సదుపాయాల గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొగాకు రహిత దినోత్సవం (నో టొబాకో డే)సందర్భంగా రోగులకు పొగాకు వాడటం వల్ల వచ్చే దుష్పరినామాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వ భారతి హాస్పిటల్ ప్రిన్సిపల్ మునీరుద్దీన్ అహ్మద్ డాక్టర్ మహేంద్ర కుమార్, డాక్టర్ శివ శంకర్ రెడ్డి సైక్రియాటిస్ట్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బర్త్ డే వేడుకల్లో విషాదం



మనగలం : శ్రీశైలం డ్యామ్ దిగువన కృష్ణానదిలో సున్నిపెంటకు చెందిన ఓ యువకుడు నీట మునిగాడు. వివరాల్లోకి వెళితే.. ఏపీ జెన్కో కాలనీకి చెందిన నిఖిల్ గుంటూరులో డిప్లమా చదువుతున్నాడు. బర్త్ డే కావడంతో సరదాగా స్నేహితులతో కలిసి లింగాలగట్టు పెద్ద బ్రిడ్జి కింద కృష్ణానదిలో ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు జారి పిల్లర్ వద్ద నీట మునిగి మృతి చెందాడు

## కూతురు మతం విషయంలో తల్లి,దండ్రుల మధ్య గొడవ

మన గళం,కర్నూలు పాతబస్తీ : కర్నూలు కు చెందిన డాక్టర్. శ్రీకాంత్ ప్రేమ వివాహం చేసుకున్నారు. శ్రీకాంత్ వాల్మీకి హిందూ వ్యక్తి కాగా... శ్రీకాంత్ భార్య ముస్లిం మతానికి చెందినది. ప్రేమ వివాహానికి ముందు ఇరువర్గాల పెద్దలు, తల్లిదండ్రులు శ్రీకాంత్ మతం ప్రకారం హిందూ సంప్రదాయంలో పెళ్లి చేశారు. పెళ్లి అనంతరం శ్రీకాంత్ ముస్లిం మతం స్వీకరించినట్లు తప్పుడు పత్రాలు సృష్టించారని బోయ సేవా సంస్థ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వాల్మీకి సంఘల నాయకులు తెలిపారు. శ్రీకాంత్ దంపతులకు ఓ అమ్మాయి పుట్టింది. అమ్మాయి ని ముస్లిం మత పద్ధతిలో పెంచాలని భార్య తరుపు బంధువులు పట్టుపట్టారని వారు తెలిపారు. తండ్రి హిందూమతం లో ఉండగా కూతురు ను ముస్లిం మతంలో ఎలా పెంచుతారని వారు ప్రశ్నించారు. మతం విషయంలో ఒత్తిడికి గురిచేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటారన్నారు. శ్రీకాంత్ కు వాల్మీకి సంఘల ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. ఈకార్యక్రమం లో డాక్టర్. శ్రీకాంత్, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ మురళీ నాయుడు, ఉల్చాల లక్ష్మణ్ నాయుడు, కుబేర స్వామి, బేతం కృష్ణుడు, తలారి కృష్ణ, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడుతున్న 7 మంది అరెస్ట్

- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్
- 91 లక్షల నగదు స్వాధీనం, 7 మొబైల్ ఫోన్ లు సీజ్ చేసిన ఆదోని ఒకటవ పట్టణ పోలీసులు




మన గళం,కర్నూలు క్రైం : గత నెలలో జరిగిన జిల్లా ఎస్పీ గారి నేర సమీక్ష సమావేశంలో బాగంగా చాలామంది యువకులు క్రికెట్ బెట్టింగ్ ను ఆన్ లైన్ లో ఆడుతూ, బెట్టింగ్ కు వ్యసనపరులుగా మారి డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా అప్పులు చేసి మరీ, ఆ అప్పులు తీర్చలేకఇంట్లో తల్లితండ్రులకు చెప్పుకోలేక , తమ భవిష్యత్తు పై వారి తల్లి తండ్రులు పెట్టుకున్న ఆశలను అడియశలు చేస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉండడం వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుచున్నాయని బెట్టింగ్ ను ఎలాగైనా అరికట్టాలని జిల్లా ఎస్పీవిక్రాంత్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారుఈ మేరకు, ఆదోని డిఎస్పియం.హేమలత సూచనల మేరకు ఆదోని %×%టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు అయిన కె. శ్రీ రామ్ , స్టేషన్ సిబ్బంది రాబడిన సమాచారము మేరకు 18.05.2025 వ తేదీన సాయంత్రం 03.30 గంటలకు వాల్మీకి నగర్ లోని వాల్మీకి గుడి కి ఎదురుగా మొబైల్ ఫోన్ లలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాపై దాడి చేసి ఎస్. ఆర్.నాగరాజును అదుపులోనికి తీసుకోగా మిగిలిన ముద్దాయులు పారిపోయారు అతని నుండీ నగదు 50,000 వేల రూపాయలను స్వాదీన పరచుకుని ఆదోని 1 టౌన్ పోలీసు స్టేషన్ నందు క్రైమ్ నంబర్ 79/2025 అండర్ సెక్షన్ 318(4),61(2),111,112(2) ,ఏ.పి.గేమింగ్ యాక్ట్ క్రికెట్ బెట్టింగ్ కేసు నమోదు చేయడమైనది. తదుపరి టెక్నాలజీ ఆధారంగా దొరికిన సమాచారం మేరకు సి.ఐ.కె. శ్రీ రామ్ , సిబ్బంది కలిసి కర్నూలు, హైదరాబాదు, ఒంగోలు,చిలకలూరు పేట, బెంగళూరు సిటిలలో తిరిగిచివరకు 30.05.2025వ తేదీన మద్యాహ్నం 11.30 గంటలకు ఆదోని టౌన్ లోని ఎల్లమ్మ కొండ లోని మర్రి చెట్టు దగ్గర 7 మంది క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుంచి 07 మొబైల్ ఫోన్ లు మరియు నగదు 91,00,000 లక్షల రూపాయలను స్వాదీనపరచుకోవడమైనది.

ముద్దాయుల నుంచి స్వాదీనపరచుకున్న వాటి వివరాలు:-

1.రూ. 91,00,000 లక్షల నగదు.

2.07 మొబైల్ ఫోన్ లు

అదుపులోనికి తీసుకోబడిన ముద్దాయి ల వివరాలు :

1. మసీదుపుర ఇస్మాయిల్ ఏ ఇస్మాయిల్, వయసు 44 సం .లు, తండ్రి యం. నజీర్ అహమ్మద్, మసీదుపుర, ఆదోని టౌన్

2. బోయ మహానంది వయసు 55 సం .లు, తండ్రి పేరు కీ.శే.రామన్న, బోయగేరి, ఆదోని టౌన్

3. బోయ రమేశ్, వయసు 26 సం .లు, తండ్రి పేరు బోయ మహానంది, మరాటి వీధి, ఆదోని టౌన్.

4. ఎస్. రాజేష్, వయసు 38 సం .లు, తండ్రి పేరు ఎస్. సంజీవ రెడ్డి, గౌరీబిధనూర్, చిక్కబళ్లాపూర్, కర్ణాటక, ప్రస్తుత నివాసము పురువంకర,సి.బ్లాక్ %-% 302, యలహంక, మదర్ డైరీ, బెంగళూరు సిటి.

5. చుండి శ్రీనివాస రావు ఏ నాయుడు, వయసు 48 సం .లు, తండ్రి పేరు కీ.శే. శ్రీరాములు, ఎద్దులూరిపాడు గ్రామము, జరుగుమల్లి మండలం, ఒంగోల్ జిల్లా, ప్రస్తుతం నివాసం మంగమూరు రోడ్, ఒంగోల్ టౌన్.

6. అడ్డాల కల్యాణ్, వయసు 33 సం, తండ్రి పుల్లయ్య, సత్యనారాయణపురం, ఒంగోల్ టౌన్,

7. రఘు ఆచారిఅయిజ, ప్రస్తుతం హైదరాబాద్.

ముఖ్య గమనిక.:

వీరు ఆడుతున్న క్రికెట్ బెట్టింగ్ యాప్స్ :

1.నేషనల్ ఎక్సేంజ్ 9

2.రాధే ఎక్సేంజ్ ,

3.వజ్రా ఎక్సేంజ్,

4నేషనల్ 777,

5మోర్ ఎక్సేంజ్

ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి సాంకేతికత సహాయంతో క్రికెట్ బుకీలను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరచిన ఆదోని డిఎస్పీ హేమలత ని , ఆదోని ఒన్ టౌన్ సిఐ శ్రీరామ్ , ఎఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ మునిస్వామి, రంగస్వామి, ఏకవీర, ఫక్కీరప్ప, హుస్సేన్ భాషాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

# శ్రీశైలంలో అహల్యబాయ్ హెూల్కర్ 300 జయంతి ఉత్సవం





మనగలం : శ్రీశైలం : మల్లికార్జున సదన్ లో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి మోమిన్ షబానా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ గారు హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి మాధవి లత గారు శ్రీశైలం అసెంబ్లీ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీ అభిరుచి మధు గారి అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు బిట్లు శివ నారాయణ రమేష్ నాయుడు గీత మాధురి గా రుమోమిన్ చల్ల దామోదర్ రెడ్డి గారు బివి సుబ్బారెడ్డి గారు స్వాతి గారు శ్రీశైలం వెంకటేశ్వర్లు చదువుల శ్రీను చాలామంది హెూల్ కర్ గురించి చక్కగా వివరించారు ఆమె పుణ్య శ్లోక అహల్యబాయిగా రాజమాతగా పరిపాలన దక్షురాలుగా ఖజానాను కాపాడే విధంగా ఆర్థిక సంస్కరణ చేసిందని ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మోడీ గారు ఆమెను స్ఫూర్తిగా చేస్తున్నారని తెలియజేశారు

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లివర్ వ్యాధిగ్రస్తుడు శ్రీనివాసులకు 10 లక్షలు ఆర్థిక సహాయం అందించిన కోడుమూరు ఎమ్మెల్యే



మన గళం కోడుమూరు: కోడుమూరు నియోజకవర్గం, గూడూరు పట్టణానికి చెందిన తెలుగు శ్రీనివాసులు అన్న లివర్ వ్యాధి సమస్యతో బాధపడుతూ ఉన్నారు. ఆవ్యాధి చికిత్సకు నయం కావడానికి అవసరమగు డబ్బులు లేనందు వలన సహాయార్థం, కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ %ణ%. విష్ణువర్ధన్ రెడ్డి గారిని మరియు కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ %మీాూ% బొగ్గుల దస్తగిరి గారిని సంప్రదించగా వారు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద శ్రీనివాసులు గారికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. వాటికి సంబంధించిన 10 లక్షల రూపాయలు లోక్ చెక్ ని వారికి అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, మరియు %ణ%. విష్ణువర్ధన్ రెడ్డి గారికి మరియు కోడుమూరు నియోజకవర్గం %మీాూ% బొగ్గుల దస్తగిరి గారికి కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో గూడూరు నగరంకి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

# జూన్ 4 న వెన్నుపోటు దినోత్సవం... కాటసాని రామిరెడ్డి.




మన గళం బనగానపల్లె : జూన్ 4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి పార్టీ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శనివారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది పాలనలో ఎన్నో విధ్వంసాలు చంద్రబాబు సృష్టించాడు. ఈ సంవత్సర కాలం లో వైయస్సార్ పార్టీ శ్రేణుల పై మారణ హోమం కూటమి ప్రభుత్వం సృష్టించింది. వైఎస్సార్సీపీ శ్రేణుల పై ఏడాది కాలంలో 766 హత్యలు,హత్యాయత్నాలు జరిగాయి. అలాగే ఏడాదికాలంలో కూటమి ప్రభుత్వంలో 390 మంది వైఎస్సార్సీపీ కార్యకర్తలు నాయకులు హత్యకు గురి చేశారు. 2466 మంది పై అక్రమ కేసులు,500 మందిని అక్రమంగా జైళ్లకు,440 మంది సోషల్ మీడియా ఆక్టివిస్ట్ ల పై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం జరిగింది. అలాగే కూటమి పాలనలో మహిళల పై అఘాయిత్యాలు, అత్యాచారాలు చాలా జరిగాయి. కూటమి హయం లో బాహాటంగా అక్రమ రేషన్ బియ్యం తరలింపు జరుగుతుంది. ఏడాది కాలం అవుతున్న సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడ అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 17 మెడికల్ కాలేజీలను తెచ్చిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ది. వైయస్ జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీ లను కూటమి ప్రభుత్వం ప్రవేట్ పరం చేయనున్నది. బనగానపల్లె నియోజకవర్గం లో ఎమ్మెల్యే గా తాను తెచ్చిన రోడ్లనే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వేస్తుంది. గ్రావెల్ తరలించడానికి టిప్పర్ కు 1200 రూపాయలు వసూలు చేస్తున్నరు టీడీపీ నాయకులు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అవుకు మండలం వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి , నంద్యాల జిల్లా వైఎస్ఆర్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి , జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి , వైఎస్ఆర్ పార్టీ మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫైజ్ , అత్తార్ జాహిద్ హుస్సేన్ , వైఎస్ఆర్ పార్టీ నాయకులు జిల్లాల శంకర్ రెడ్డి , అంబటిరవిరెడ్డి తదితర పాల్గొన్నారు.

# నూతన చైర్మన్ అధ్యక్షతన తొలి కౌన్సిల్ సమావేశం

**- వార్డులో పనులు జరగడం లేదంటూ పలువురు సభ్యులు అసంతృప్తి**

**- ఎలాంటి పని జరిగినా చైర్మెన్ కు తెలియాల్సిందే : కౌన్సిలర్లు**



మనగలం ఆదోని : ఆదోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం ఉదయం మున్సిపల్ చైర్మన్ సిహెచ్ లోకేశ్వరి అధ్యక్షతన సమావేశం సాగింది . తమ వార్డులో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదంటూ పలువురు కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. మొదటగా 36వ వార్డు కౌన్సిలర్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో చైర్మన్ ను ఆహ్వానించకుండా అభివృద్ధి పనులు ఎలా ప్రారంభిస్తారని అధికారులను ప్రశ్నించారు. తాజాగా కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ యంత్రాలను మున్సిపల్ చైర్మన్ లేకుండానే వార్డు కౌన్సిలర్ తో అధికారులు ప్రారంభించారని ఇదెక్కడి పద్ధతి అన్నారు. వైద్యశాఖ అధికారి మున్సిపల్ పరిధిలో ఉంటారని ఆ విషయాన్ని మర్చిపోయి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. అలాగే ఆదోని పట్టణంలో ఉన్నటువంటి హిందూ స్మశాన వాటిక దహన యంత్రాలు ఎన్నో సంవత్సరాలుగా కొనుగోలు చేసే మూలకు ఉంచారని వెంటనే వినియోగానికి అయ్యే నిధులను సమకూర్చి యుద్ధ ప్రాతిపదికన వాడుకలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి జోక్యం చేసుకొని మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అభివృద్ధి పనులు జరిగినా తనకు సమాచారం ఇవ్వాలని కమిషనర్ కు ఆదేశించారు.

ఆదోని ముఖ ద్వారం కూలిపోతోంది మరమ్మత్తు చేయాలి

ఆదోని పట్టణ సమీపంలోని కొత్త బస్టాండ్ దగ్గర జైహింద్ ముఖద్వారం శిథిలావస్థకు చేరుతుందని వెంటనే మరమ్మత్తు చేయించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు 22 వార్డు కౌన్సిలర్ చలపతి. ఎన్నో ఏళ్ల కింద ఆర్చ్ నిర్మాణం చేపట్టారని నేడు శిథిలావస్థకు చేరుతుందని అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తు చేపట్టాలని చైర్మన్ కోరారు. కమిషనర్ స్పందిస్తూ .. కౌన్సిలర్లతోపాటు అధికారులు పరిశీలించి తగిన మరమ్మత్తులు చేపడతామని సభ ముఖంగా హామీ ఇచ్చారు కమిషనర్.

అధికారులు సభకు రారెందుకు

ఆదోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి విద్యుత్ శాఖ అధికారులు ఎన్నోసార్లు హాజరు కావాలని సమాచారం అందించిన ఎందుకు సభా సమావేశానికి హాజరు కావడం లేదని ప్రశ్నించారు కౌన్సిలర్ బాలాజీ. పట్టణంలో ఎన్నో చోట్ల విద్యుత్ సమస్యలు ఉన్నాయని సమస్యను ఎన్నోసార్లు సభలో ప్రస్తావించినా విద్యుత్ శాఖ అధికారుల పరిధిలో ఉందని చెబుతున్నారని విద్యుత్ శాఖ అధికారులు సభకు రావాలని ఎన్నోసార్లు సమాచారం ఇచ్చిన ఎందుకు రావడం లేదన్నారు. విద్యుత్ అధికారులు మున్సిపాలిటీకి సహకరించకపోతే మున్సిపాలిటీ కూడా విద్యుత్ శాఖ అధికారులు సహకరించకూడదని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు సభకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కౌన్సిల్ సమావేశంలో మొత్తం 17 అంశాలు ఏజెండాగా ఉంచగా 14 అంశాలు ఆమోదం పొందాయని మున్సిపల్ చైర్మన్ సిహెచ్ లోకేశ్వరి తెలియజేశారు . కౌన్సిల్ సమావేశానికి మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజనీర్ ,హెల్త్ ఆఫీసర్, పలువురు అధికారులు పాల్గొన్నారు





# వేగా జువెలర్స్ ఎగ్జిబిషన్ కం-సేల్ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్




మన గళం,కర్నూలు సిటి : నగరంలోని హోటల్ డివిఆర్ మ్యాన్సన్ లో ఏర్పాటుచేసిన వేగా జువెలర్స్ ఎగ్జిబిషన్ కం సేల్ కార్యక్రమాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీమతి పద్మలత రెడ్డి తోపాటు వేగా జువెలర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. వేగ జ్యువెలర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ కం సేల్స్ లోనీ ఆభరణాలను రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఆధునిక డిజైన్లను రూపొందిస్తూ వేగా జువెలర్స్ వ్యాపారంలో ముందుకు సాగడం అభినందనీయమని చెప్పారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బంగారు, వజ్ర ఆభరణాలకు సంబంధించి ప్రజలలో అభిరుచులలో ఎప్పటికప్పుడు మార్పులు వస్తున్నాయని, వాటిని గమనించి వారి అభిరుచులకు తగ్గ విధంగా ఆధునిక డిజైన్లతో జ్యువెలర్స్ ని అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు .నగరంలో వేగా జువెలర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ కం సేల్స్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# హరితాంధ్ర లో భాగంగా జూన్ 5 వ తేదీన మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం చేయాలి



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : హరితాంధ్ర లో భాగంగా జూన్ 5 వ తేదీన మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హరితాంధ్ర కార్యక్రమంలో జిల్లా లో ఒక లక్ష మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు.. అటవీ శాఖ అధికారులు మొక్కలను అన్ని ప్రదేశాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాలనీలు , కొండ ప్రాంతాలు, నీటి సమూహాలు , పార్కులు , కార్యాలయాలు, ఫారం పాండ్స్ తదితర అన్ని ప్రదేశాలలో మొక్కలు నాటాలని ఆదేశించారు. భాగంగా గార్గేయపురం నగరవనం లో నిర్వహించాలని ఆదేశించారు. మామిడి , సపోటా , దానిమ్మ , జామ , నేరేడు తదితర పండ్ల మొక్కలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ శ్యామల, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డి ఆర్ డి ఏ పిడి రమణారెడ్డి, డ్వామా పిడి వెంకటరమణయ్య, మెప్మా పీడీ నాగ శివలీల, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లు తేజశ్రీ , విజయకుమార్ , సోషల్ ఫారెస్ట్ అధికారులు,ఆదోని ,ఎమ్మిగనూరు ,గూడూరు మున్సిపల్ కమిషనర్లు , హార్టికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుంకేసుల గ్రామంలో ఆర్ఆర్ పెట్రోల్ బంకును ప్రారంభించిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం లోని కర్నూలు మండలం, సుంకేసుల గ్రామంలో, విశ్వేశ్వర రెడ్డి మరియు మార్కండేయ వారి ఆహ్వానం మేరకు,నూతనంగా ఏర్పాటుచేసిన %=.=%. పెట్రోల్ బంకును కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ %మీాూ% బొగ్గుల దస్తగిరి గారు, రిబ్బన్ కట్ చేసి పెట్రోల్ బంకును ప్రారంభోత్సవం చేశారు. ఆ తర్వాత అక్కడ ఉన్న కారు కు పెట్రోల్ పంపుతో పెట్రోల్ను ఫుల్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఇలకైలాసమైన శ్రీశైలంలో యోగాంధ్ర కార్యక్రమాలు

**-ఆరోగ్యం ఆధ్యాత్మిక సాధనకు యోగ ప్రధాన ప్రక్రియ**
**-ప్రతి ఒక్కరు యోగ క్రియలను అనుసరించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోండి**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మన గళం,శ్రీశైలం : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న యోగాంధ్ర కార్యక్రమంలోలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం శ్రీశైల మహాక్షేత్రంలోని గంగాధరమండపం నుండి నంది సర్కిల్ వరకు 1500 మందిచే నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, శ్రీశైలనియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు తదితరులు జ్యోతిప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ యోగా గురువు గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం కార్యక్రమములో యోగాను చేయించారు. ప్రముఖ సంస్కృత పండితులు డా. దీవి హయగ్రీవాచార్యుల వారు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సంప్రదాయ నృత్యంతో యోగా కార్యక్రమం నిర్వహించబడింది. చిరంజివి గంధవళ్ళ రాధా రమణి గణపతి ప్రార్థన, సరస్వతి ప్రార్థన, శివస్తోత్రాలకు సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 21 నుంచి జూన్ 21 వ తేదీ వరకు నెలరోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలలోని అయిదు పర్యాటక ప్రదేశాలలో యోగ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిన మేరకు శనివారం ఇలకైలాస సన్నిధిలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా 1500 మందితో యోగ నిర్వహించుకున్నామన్నారు. ఇందులో భాగంగానే జూన్ 7వ తేదీ మహానంది దేవస్థానంలో, 13వ తేదీ బెలుంగుహలు, 18వ తేదీన అహోబిలం, 20వ తేదీన పచ్చర్ల జంగిల్ క్యాంపులో యోగ కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలలో యోగ శిక్షకులను తయారుచేసి జిల్లా వ్యాప్తంగా 8 లక్షల మందికి యోగ నేర్పించి, అంతర్జాతీయ యోగా కార్యక్రమములో పాల్గొనేందుకు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. 2014లో ఐక్యరాజసమితి భారతదేశంలో పుట్టిన యోగాను జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగాదినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో ఇప్పటి వరకు 170 దేశాలలో యోగ ప్రక్రియలను అవలంభిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగా దినచర్యలో భాగమై ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు చిహ్నం కావాలని ఆకాంక్షించారు. జిల్లాలో ఈశాన్య భాగమైన శ్రీశైలమహాక్షేత్రంలో మొట్టమొదటి యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. నాట్యానికి, యోగానికి అధిదేవుడు పరమశివుడేనని, శివసన్నిధిలో యోగాభ్యసనాలు చేస్తే భగవంతుడి నిండైన ఆశీస్సులు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. యోగాగురువు యోగాంశాలను వివరిస్తూ అందరిచేత యోగాసనాలు చేయించడం సంతోషదాయకరమని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యకరమైన జీవితం, సుఖసంతోషాలు, బాధల నుండి విముక్తి, మానసిక ప్రశాంతత మొదలైనవన్నీ యోగసాధన ద్వారా పొందవచ్చునని తెలిపారు. యోగా వలన శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎన్నో మంచిఫలితాలు పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈనెల 16వ తేదీన నంద్యాల పట్టణంలో దాదాపు 10 వేల మంది ఉద్యోగులు, సిబ్బందిచే యోగాసనాలు అభ్యసించేందుకు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 75 సంవత్సరాలు నిండిన వృద్ధులకు కూడా మూడు ప్రదేశాలలో యోగాసనాలు చేయించేందుకు కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. జూన్ 21వ తేదీన దాదాపు 8 లక్షల మందితో యోగ కార్యక్రమంలో భాగస్వాములు చేసేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నెలరోజులపాటు యోగ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ సూచనల మేరకు శ్రీశైల క్షేత్రంలో యోగ కార్యక్రమం నిర్వహించి విజయవంతం చేశామన్నారు. యోగాచార్యులు 1500 మంది అభ్యాసకులకు చక్కగా యోగా నేర్పించారన్నారు. యోగ కార్యక్రమములో పాల్గొన్న ప్రతి ఒక్కరు ప్రతీరోజు అరగంట సమయం కేటాయించి యోగా చేసి ఆయుషును పెంచుకోవాలన్నారు. తాను కూడా ప్రతీరోజు యోగాభ్యసనాలు నిర్వహించి ఆయుషును పెంచుకుని ప్రజలకు మరిన్ని సేవలను అందించేందుకు కృషి చేస్తానన్నారు.జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ యోగా కార్యక్రమంలో నిర్వహించే యోగా ప్రక్రియను అనుసరించాలని సూచించారు. జూన్ 21వ తేదీ నిర్వహించే అంతర్జాతీయ యోగాదినోత్సవానికి జిల్లా తరుపున అత్యధిక మంది యోగాభ్యసనాలు చేసేందుకు అన్నిస్థాయిల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. ఈ మెగా యోగాంధ్ర కార్యక్రమములో పాల్గొన సాధకులకు అభినందించారు. అనంతరం దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం, స్థానిక శాసనసభ్యులు పర్యాటక ప్రదేశాలలో మొదటి యోగ కార్యక్రమాన్ని శ్రీశైలదేవస్థానములో నిర్వహించడానికి అవకాశం కల్పించడం ఎంతో సంతోషదాయకమన్నారు. యోగా అనేది మన సంస్కృతిలో అనాదిగా ఆచరణలో ఉందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. శాసనసభ్యులు సూచించినట్లుగా దేవస్థానం తరుపున యోగా శిక్షకులను ఏర్పాటు చేసి ప్రతీరోజు కూడా సిబ్బందికి, స్థానికులకు మరియు యాత్రికులకు యోగాపై శిక్షణను నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా యోగా అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. యోగా గురువు గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం ప్రతి ఆసనానికి వివరణ ఇస్తూ యోగాపరమైన అంశాలను ఆధునిక వైద్య విజ్ఞానంతో అనుసంధానం చేస్తూ ఆయా విశేషాలను, యోగావలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ అభ్యాసకులచే యోగాసనాలు చేయించారు. శారీరక ఆసనాలు, శ్వాసపై ధ్యాస, ధ్యానం, ప్రాణాయామం మొదలైనవన్నీ యోగాలోని ప్రధాన క్రియలు అని తెలిపారు. కార్యక్రమములో సూక్ష్మవ్యాయమం, వృక్షాసనము, వక్రాసనము, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధహలాసనము, శలభాసనము, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. చివరగా శాంతిమంత్రాలతో ఈ యోగా కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమములో పలువురు జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, శివసేవకులు, స్థానిక చెంచు గిరిజనులు, యాత్రికులు తదితరులు పాల్గొన్నారు.



## దేశంలో కల్లా పింఛన్లు రాష్ట్రంలోనే అధికం



**- పింఛన్ల పంపిణీలో మంత్రి టీజీ భరత్**
**- ఇబ్బందులు అధిగమించి మాట ప్రకారం పింఛన్లు**

మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : దేశంలోకెల్లా అధిక మొత్తంలో సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్రం ఏపీ ఒక్కటేనని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం 48వ వార్డు అమీర్ హైదర్ నగర్‌లో మంత్రి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి పలువురు లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు. పింఛన్ల నగదు సక్రమంగా జరుగుతుందా? లేదా? అని లబ్ధిదారులను ఆరా తీశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీనిచ్చారు. బి.నాగమ్మక, సందేపోగు సుకుమార్, వడ్డే లక్ష్మీదేవి, యూ.లక్ష్మన్నలకు వృద్ధాప్య, కే.డ్యాని, వి.రామకృష్ణలకు దివ్యాంగుల పించన్లు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆదాయం సమకూర్చుకోలేని వివిధ వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, వారికి క్రమం తప్పకుండా ప్రతి నెలా 1వ తేదీ, ఆరోజు సెలవు రోజు ఉంటే ఒకరోజు ముందే పింఛన్ల నగదు ఇచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గడిచిన 11 నెలలుగా ఎలాంటి ఆటంకం లేకుండా పక్కా ప్రణాళిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. దేశంలో పింఛన్ల కోసం వేల కోట్లు కేటాయిస్తున్నది ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేనని, పేదల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. పేదలకు రోజువారీ ఖర్చులకు పింఛన్ల నగదు ఎంతగానో ఉపయోగపడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందిస్తున్నామని పేర్కొన్నారు. అమీర్ హైదర్ నగర్ నందు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, తొలి దశలో రూ. 1.54 కోట్లు కేటాయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇవ్వడం జరిగిందని, ఒక్కొక్కటిగా తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వానికి ఆదాయం పెంచి ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చుస్తారని పేర్కొన్నారు.కమిషనర్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక పింఛన్ల పంపిణీ ఒక్క రాష్ట్రంలోనే పకడ్బందీగా జరుగుతుందని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం ప్రతి నెలా పింఛన్ల నగదు అందిస్తోందన్నారు. నగరంలో ప్రతి నెలా సుమారు 36 వేల మందికి రూ. 16 కోట్ల రూపాయలు పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. ఆమీర్ హైదర్ కాలనీ రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టామని, రూ. 40 లక్షలతో డబ్లూబియం రహదారి నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియ టెండర్ దశలో ఉందని, రూ. 1.16 కోట్ల సిసి రహదారి నిర్మాణానికి సైతం చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

## ఆర్ కొంతలపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం, కర్నూలు మండలం ఆర్ కొంతలపాడు గ్రామంలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన %చీ=% భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా, కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ %మీూా% బొగ్గులు దస్తగిరి గారు హాజరై, వృద్ధులు,మహిళలకు, 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు,ఇచ్చిన మాట ప్రకారం ఒకరోజు ముందుగానే అవ్వ, తాతలకు ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ, లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూల్ ఎంపీడీవో రఘునాథ్ గారు, గ్రామ సర్పంచ్ మహానంది గారు, ఇన్చార్జి పంచాయతీ సెక్రటరీ ఓబుల్ రెడ్డి గారు, మరియు సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ విత్తనాలు ఎరువులు, వ్యవసాయ పరికరాలు వెంటనే ఇవ్వాలి,, సిపిఎం డిమాండ్




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం లో నేడు గూడూరు పట్టణంలో సిపిఎం ప్రాంతీయ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రాంతీయ కార్యదర్శి జే, మోహన్ అధ్యక్షతన జరిగింది,, సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ నారాయణ హాజరై ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభమైన కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు వ్యవసాయ పరికరాలు ఇప్పటివరకు అందించలేదని, వెంటనే అందించాలని అన్నారు, అదేవిధంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, ఇప్పటికైనా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని, అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఎనిమిది వారాల బిల్లులు పడనందన ఉపాధి కూలీలు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఉపాధి కూలీల బిల్లులు చెల్లించి తిండి పెట్టమంటే జూన్ 20 తేదీన జరిగే యోగా డే పేరుతో ఉపాధి కూలీలను రిజిస్ట్రేషన్ చేయించడం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సిగ్గుచేటని, ఇప్పటికైనా ఉపాధి కూలీల ఎనిమిది వారాల బిల్లులు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు, అదేవిధంగా గూడూరు ను నగర పంచాయతీ చేసి ఉపాధి హామీ పథకాన్ని ఎగనామం పెట్టారని గూడూరులో దాదాపు 80 శాతం మంది పేద ప్రజలు వ్యవసాయంపై ఆధారపడుతూ జీవిస్తున్నారని గూడూరు గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు వేల మంది కార్మికులు ఉపాధి హామీ పథకానికి వెళ్లే వారని అటువంటి గూడూరూ ను ఎవరి ప్రయోజనాల కోసం నగర పంచాయతీ చేశారు తెలియదు గాని నగర పంచాయతీ అయినప్పుడు నుండి గూడూరు అభివృద్ధికి నోచుకోవడం లేదని, ఉపాధి హామీ పథకాన్ని తొలగించడంతో గూడూరు పట్టణంలోని పేద ప్రజలు వేసవికాలంలో పనులు లేక వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని, కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గూడూరు పట్టణానికి ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి గూడూరు పట్టణాన్ని అభివృద్ధికి తోడ్పడాలని ఆయన డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఎం నాయకులు దానమన్న, మద్దిలేటి, కొమ్మురాజు తదితరులు పాల్గొన్నారు

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310